


సుఖం
www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

శుక్రవారం 4, అక్టోబర్ 2024 పేజీలు : 4


# ధాన్యం కొనుగోలుకు పూర్తి చేయాలి

- సీఎం రేవంత్ రెడ్డి
- ప్రతి కొనుగోలు కేంద్రానికి ఒక సీరియల్ నెంబర్ కేటాయించాలి..
- సన్న, దొడ్డు రకాల ధాన్యానికి వేరు వేరు కేంద్రాల ఏర్పాటు..
- కొనుగోలు సమస్యలు తెలిపేందుకు ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు..
- ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల వ్యవధిలో రైతులకు చెల్లింపులు..
- ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ లు ప్రతిరోజు తనిఖీ చేయాలి..
- దసరా కంటే ముందు టీచర్ల నియామకం పూర్తి చేయాలి..
- ధాన్యం కొనుగోలు ఏర్పాట్లు , డీఎస్సి సర్టిఫికెట్ వెరిఫికేషన్, అపాయింట్మెంట్ ఆర్డర్ల ప్రక్రియపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎం...



2లో..

ఖరీఫ్ సీజన్ సంబంధించిన ధాన్యం కొనుగోలుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని సీఎం ఏ. రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం ఖరీఫ్ సీజన్ 2024-25 కు సంబంధించి ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు, డీఎస్సి సర్టిఫికెట్ వెరిఫికేషన్, అపాయింట్మెంట్ ఆర్డర్ల ప్రక్రియపై సీఎం ఏ. రేవంత్ రెడ్డి హైదరాబాద్ లోని సచివాలయం నుంచి రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి, డిజిపి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, డి. మధుసూదన్ నాయక్ లతో కలిసి పాల్గొన్నారు. ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలు సంబంధించిన అంశాలను వివరిస్తూ ఉన్నతాధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ధాన్యం కొనుగోలులో పాటించాల్సిన నాణ్యత ప్రమాణాలు, సన్న రకం ధాన్యం కొనుగోలుకు 500 రూపాయల బోనస్ తదితర అంశాలను వివరించారు. ఈ సందర్భంగా సీఎం ఏ. రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు సంబంధించి జిల్లాలో పటిష్ట కార్యాచరణ తీసుకోవాలని అన్నారు. 7 వేలకు పైగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు రాష్ట్ర స్థాయిలో ఏర్పాటు చేసుకుంటున్నామని అన్నారు.

● ఖమ్మం/ తల్లాడ (అక్షరంన్యూస్)

# అర్హులందరికీ సంక్షేమ ఫలాలు..




- రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ పథకాలను సక్రమంగా, మరింత సమర్థవంతంగా అమలు
- ఫ్యామిలీ డిజిటల్ కార్డుల (ఎఫ్‌డీసీ) జారీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- వన్ స్టేట్ అండ్ న్ కార్డు ఆలోచనతో చేపట్టిన ఈ బహుళ ప్రయోజన కార్డుల జారీ ప్రక్రియను ప్రజలంతా వినియోగించుకోవాలి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**ఖమ్మం/తల్లాడ (అక్షరంన్యూస్):** రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలను సక్రమంగా, మరింత సమర్థవంతంగా అమలు చేయడానికే ఫ్యామిలీ డిజిటల్ కార్డులు (ఎఫ్ డిసి) జారీ చేస్తున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. వన్ స్టేట్ %-% వన్ కార్డు ఆలోచనతో చేపట్టిన ఈ బహుళ ప్రయోజన కార్డుల జారీ ప్రక్రియను ప్రజలంతా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు రూపకల్పనకు సంబంధించిన సర్వే పత్రాలను సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలోని సిఖ్ విలేజ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యమంత్రిగారు లాంఛనంగా విడుదల చేశారు. ఈ సందర్భంగా ఫ్యామిలీ డిజిటల్ కార్డు ప్రాధాన్యతను ముఖ్యమంత్రిగారు వివరించారు. రేషన్ కార్డు, ఆరోగ్యశ్రీ, రైతు బీమా, రైతు భరోసా, షాదీ ముబారక్, కల్యాణ లక్ష్మి, ఆసరా పెన్షన్ వంటి ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన వివరాలు 30 శాఖలు 30 రకాలుగా సమాచారం సేకరించడం వల్ల సమస్యలు తలెత్తుతున్నాయి. అలా కాకుండా అర్హులైన వారందరూ ఒకే కార్డు ద్వారా ఈ సేవలు పొందడానికి వీలుగా ఫ్యామిలీ డిజిటల్ కార్డు అందజేస్తారు. ఇందుకోసం 3 నుంచి 5 వ తేదీ వరకు పైలెట్ ప్రాజెక్టుగా ప్రారంభించాం. ప్రతిపక్షాలు

మిగతా2 లో..

# 2 రోజుల్లో డీఎస్సీ వెరిఫికేషన్ పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- రోటరీ నగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డీఎస్సీ
- సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం /తల్లాడ (అక్షరంన్యూస్):** డీఎస్సీ పరీక్షలో ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియ రెండు రోజులలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక రోటరీ నగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేపడుతున్న డీఎస్సీ

మిగతా2 లో..



# జిల్లాలో ప్రారంభమైన డిజిటల్ కార్డు సర్వే..

**కుటుంబ వివరాలు పకడ్బందీగా నమోదు చేయాలి: జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ అక్షరం న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డిజిటల్ కార్డు సర్వే ప్రక్రియ గురువారం జిల్లాలో ప్రారంభమైంది. డిజిటల్ కార్డు సర్వేలో భాగంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో విస్తృతంగా పర్యటించి సర్వేలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబ డిజిటల్ కార్డు జారీ చేసేందుకు పైలెట్ ప్రాజెక్టులో భాగంగా జిల్లాలో ఏడు గ్రామాలు, మూడు మున్సిపాలిటీ ల లోని వార్డులను ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. లక్ష్మీదేవి పల్లి మండలం లాల్ తండా పంచాయతీలో 171 కుటుంబాలు, పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని పదవ వార్డులో 330 కుటుంబాలు, దమ్మపేట మండలం ఆళ్లపల్లి పంచాయతీలోని 175కుటుంబాలు, ములకలపల్లి మండలం ముత్యాలంపాడు గ్రామంలో 178 కుటుంబాలు, అశ్వాపురం మండలం

మిగతా2 లో..

# ధాన్యం కొనుగోలుకు పూర్తి చేయాలి




(మొదటి పేజీ తరువాయి)

గతానికి భిన్నంగా ఈ సీజన్ నుంచి సన్న రకం, దొడ్డు రకం ధాన్యం కొనుగోలుకు వేర్వేరు కౌంటర్లు, కాంటాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి ఒక సీరియల్ నెంబర్ ఏర్పాటు చేయాలని, రైస్ మిల్లులకు తరలించే ధాన్యం బస్తాలపై ఆ సీరియల్ నెంబర్ వేయాలని అన్నారు. సన్నరకం ధాన్యం బస్తాలపై తప్పనిసరిగా సీరియల్ నెంబర్ ఉండాలని సీఎం తెలిపారు. ధాన్యం కొనుగోలుకు అవసరమైన మేర గోనె సంచులు అందుబాటులో ఉండేలా కమీషనర్ చర్యలు తీసుకోవాలని, అకాల వర్షాల వల్ల ధాన్యం తడిచి పోకుండా టార్పాలిన్ కవర్లు సిద్ధం చేయాలని తెలిపారు.
వ్యవసాయ శాఖ అధికారులు ధాన్యం నాణ్యత ప్రమాణాలపై రైతులలో ప్రచారం కల్పించాలని, అదే విధంగా సన్న రకం దాన్యం గుర్తింపు పక్కాగా జరిగేలా చూడాలని అన్నారు. బస్తాలలో నింపిన ధాన్యాన్ని ఎప్పటి కప్పుడు మిల్లులకు తరలించేలా రవాణా వ్యవస్థ ఏర్పాటు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి జిల్లా కలెక్టర్లు బాధ్యత తీసుకోవాలని, ప్రతి రోజు పర్యవేక్షించాలని, క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించాలని అన్నారు. ధాన్యం కొనుగోలులో వచ్చే ఇబ్బందుల పరిష్కారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని సీఎం అన్నారు. రాష్ట్ర సరిహద్దుల వద్ద పోలీసులు అప్రమత్తంగా ఉండాలని, ఇతర రాష్ట్రాల నుంచి మన వద్దకు ధాన్యం రాకుండా చూడాలని అన్నారు. తాళ్ళు, తరుగు అంశంలో అవకతవకలు చేస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తే వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. ఉమ్మడి జిల్లాల నోడల్ అధికారులు ప్రతి రోజు కలెక్టర్ లతో కొనుగోలు ప్రక్రియ పర్యవేక్షించాలని అన్నారు. సీ.ఎం.ఓ. అధికారులు సైతం నిరంతరం ధాన్యం కొనుగోలును పరిశీలించాలని, రెగ్యులర్ గా నివేదికలు అందించాలని అన్నారు. వాతావరణ శాఖతో సమన్వయం చేసుకుంటూ పని చేయాలని, వర్షాభావ పరిస్థితుల్లో అప్రమత్తంగా ఉంటూ చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతులకు అవసరమైన సూచనలు ముందస్తుగానే అందజేయాలని, ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తరలించాలని సీఎం తెలిపారు. 11,652 టీచర్ల భర్తీ కోసం డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసి విజయవంతంగా పరీక్షలు నిర్వహించి 1:3 క్రింద ఎంపిక చేసి ఫలితాలు ప్రకటించామని, ఇప్పటి వరకు 9090 మంది అభ్యర్థుల సర్టిఫికెట్లు వెరిఫికేషన్ జరిగిందని అన్నారు. 2 రోజుల్లో సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని, దసరా కంటే ముందు టీచర్ల నియామకం పూర్తి కావాలని, జిల్లా కలెక్టర్లు దీనిని ప్రాధాన్యత అంశంగా పూర్తి చేయాలని అన్నారు.
ఈ సమీక్ష లో లిరాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలి మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమని, ఏ చిన్న ఇబ్బంది లేకుండా సమర్థవంతంగా ధాన్యం కొనుగోలు జరిగేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు.
ప్రభుత్వం కొన్నివేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని అన్నారు. దొడ్డు రకం ధాన్యానికి ప్రపంచంలో డిమాండ్ తగ్గిపోతుందని, కేంద్ర ప్రభుత్వం కూడా కొనుగోలు తగ్గించిందని అన్నారు. ప్రజలకు అందించే రేషన్ బియ్యం అక్రమ రవాణా, దుర్వినియోగాలను అరికట్టేందుకు జనవరి నుంచి సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. సన్న రకం ధాన్యం సాగు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ ప్రకటించిందని తెలిపారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ లో తెలంగాణ వ్యాప్తంగా 60 శాతం మేర సన్న రకం ధాన్యం సాగు చేశారని, ప్రభుత్వం 91 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు అంచనాతో చర్యలు తీసుకుంటుందని, దాదాపు 47 లక్షల మెట్రిక్ టన్నుల సన్న వడ్లను కొనుగోలు చేయబోతున్నామని అన్నారు. జిల్లా స్థాయిలో అవసరాల మేరకు నూతన కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన ప్యాడీ క్లీనర్, ఇతర సామాగ్రి వెంటనే యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని అన్నారు. దొడ్డు రకం ధాన్యం, సన్న రకం ధాన్యం కోనుగోలు కేంద్రాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ రావద్దని అన్నారు. మిల్లర్ల వద్ద ఎటువంటి ధాన్యం కోతలు జరగవద్దని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం భద్ర పరిచేందుకు అవసరమైన మేర ఇంటర్మీడియట్ గోడౌన్ సన్నద్ధం చేయాలని, ప్రతి జిల్లాలో ధాన్యం కొనుగోలు ఫోన్ నెంబర్ తో కూడిన గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 48 గంటల్లో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రక్క రాష్ట్రాల ధాన్యం మన కొనుగోలు కేంద్రాలకు రాకుండా సరిహద్దు వద్ద చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్లి అధికారులతో మాట్లాడుతూ, ప్రతి కొనుగోలు కేంద్రం పరిధిలో ఉన్న గ్రామాలలో సాగు చేసిన ధాన్యం వివరాలు వ్యవసాయ శాఖ నుంచి తీసుకొని దానికి తగిన విధంగా కొనుగోలు కేంద్రాల వద్ద ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లాలో 236 కొనుగోలు కేంద్రాలు ప్రతిపాదించడం జరిగిందని, క్షేత్రస్థాయిలో అవసరాలను పరిశీలించి మరిన్ని కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన ఇన్ఫ్రాస్ట్రక్చర్ వారం రోజులలో సిద్ధం చేయాలని అన్నారు. సన్న రకం ధాన్యం వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారి క్షేత్ర స్థాయిలో పరిశీలించి రైతు, విస్తీర్ణంలో సాగుచేసిన సన్న రకం, వచ్చిన దిగుబడి మొదలగు వివరాలను ధృవీకరించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే షెడ్యూల్ ప్రకారం అవసరమైన ప్యాడీ క్లీనర్ ఏర్పాటు చేయాలని అన్నారు.
హర్వెస్టర్ తప్పనిసరిగా పాన్ పెట్టి వాడాలని దీనిని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ పరిశీలించాలని అన్నారు. అవసరమైన మేర టార్పాలిన్లు లు కేంద్రం వద్ద అందుబాటులో ఉండాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద 3 రోజులకు అవసరమైన మేర గన్నీ సంచులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అన్నారు. రవాణా కాంట్రాక్ట్ ప్రకారం వాహనాలు కొనుగోలు కేంద్రాల వద్ద షెడ్యూల్ కావాలని అన్నారు. అంతరాష్ట్ర చెక్ పోస్టులు అప్రమత్తం కావాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం రావద్దని అన్నారు. జిల్లాలో దాన్యం కొనుగోలుకు సంబంధించి సమస్యలు తెలిపేందుకు జిల్లాలో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేశామని, 1077 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయాలని అన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో ఫిర్యాదులు, సమస్యలకు 1077 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయాలని సూచిస్తూ ఫ్లెక్సీ ఏర్పాటు ఉండాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో అదనపు డిసిపి ప్రసాద రావు, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా రవాణాధికారి వెంకటరమణ, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీం, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ప్రారంభమైన డిజిటల్ కార్డు సర్వే..



అశ్వాపురం మండలం చందర్లపాడు పంచాయతీ లోని 190 కుటుంబాలు, మణుగూరు మున్సిపాలిటీలోని ఆరవ వార్డులో 248 కుటుంబాలు, చర్ల మండలం పులిగుండాల గ్రామంలో 190 కుటుంబాలు, భద్రాచలం గ్రామ పంచాయతీలోని 9వ వార్డులో 280 కుటుంబాలు, దమ్మపేట మండలం ఆళ్లపల్లి గ్రామంలోని 175 కుటుంబాలు, ములకలపల్లి మండలం ముత్యాలంపాడు గ్రామంలోని 178 కుటుంబాలు, ఇల్లందు మండలం పూబెల్లి పంచాయతీలోని 172 కుటుంబాలు మరియు ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని 19 వార్డులో 310 కుటుంబాలకు ఈ కుటుంబ సర్వే నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. కుటుంబ డిజిటల్ కార్డ్ లో కుటుంబ వివరాలను ఎటువంటి తప్పులు లేకుండా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సర్వేలో కుటుంబ సభ్యుల పేర్లు, పుట్టిన తేదీ, యజమానితో గల సంబంధం తదితర వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలనిఅధికారులకు తెలిపారు. అదేవిధంగాకుటుంబంలో చనిపోయిన, వివాహం చేసుకొని వెళ్లిన వారి వివరాలను తొలగించాలని అదేవిధంగా కొత్తగా వివాహమై కుటుంబంలోకి వచ్చిన వివరాలను మరియు పిల్లల వివరాలను నమోదు చేయాలనితెలిపారు. కుటుంబ సభ్యుల అనుమతితో గ్రూప్ ఫోటో పొందుపరచాలని కలెక్టర్ తెలిపారు.

ఈ సర్వేలో అదనపు కలెక్టర్లు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, తాసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు మరియుసంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు. సర్వేలో భాగంగా ఎటువంటి సందేహాలు వున్నా వెంటనే తమ దృష్టికి తేవాలని అధికారులను ఆదేశించారు.

## 2 రోజుల్లో డీఎస్సీ వెరిఫికేషన్ పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియను కలెక్టర్ తనిఖీ చేశారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో డీఎస్సీ అభ్యర్థుల వెరిఫికేషన్ కోసం 14 బృందాలను ఏర్పాటు చేశామని, ఇందులో ఎస్.జి.టి. పోస్టుల అభ్యర్థుల కోసం 8 బృందాలు, ఎస్.ఏ. పోస్టుల అభ్యర్థుల కోసం 6 బృందాలు ఏర్పాటు ఆయన చేసినట్లు తెలిపారు.
డీఎస్సీ పోస్టుల భర్తీకి ప్రభుత్వం 1:3 రేషియోలో అభ్యర్థులను ఎంపిక చేసిందని, ఖమ్మం జిల్లా పరిధిలో ఎస్.జి.టి. 508, స్కూల్ అసిస్టెంట్లు 855, ఎల్.పి. 49, పీఈటి లు 30 మంది మొత్తం 1442 మంది అభ్యర్థులు ఎంపిక అయ్యారని, వీరి సర్టిఫికెట్లను అవసరమైతే అదనపు బృందాలను ఏర్పాటు చేసి 2 రోజులలో వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.
కలెక్టర్ తనిఖీ సందర్భంగా జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, మండల విద్యాధికారి శ్రీనివాసరావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ ఫలాలు..

(మొదటి పేజీ తరువాయి)

దీనిపై ఏవైనా సూచనలు, సలహాలు ఉంటే ఇవ్వాలి.
కుటుంబంలో సభ్యులు పెరిగినందున ప్రజలంతా కుటుంబ డిజిటల్ కార్డు కోసం వివరాలను నమోదు చేయించుకోవాలి. ఇందులో అవసరమైన మార్పుచేర్పులు ఎప్పుడైనా చేసుకోవచ్చు. ఒక్క క్లిక్ తో కుటుంబ సమగ్ర సమాచారం ఉండాలన్న ఆలోచనతో ఈ విధానం తీసుకొచ్చాం. ఒకసారి కార్డు పొందిన తర్వాత రేషన్ తో పాటు ఇతర ప్రభుత్వ సౌకర్యాలను ఎక్కడి నుంచైనా పొందడానికి వీలుంటుంది. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి , సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి , ఎమ్మెల్సీ మిర్జా రహ్మత్ బేగ్ , ఎమ్మెల్యే శ్రీగణేశ్ , మేయర్ గద్వాల విజయలక్ష్మి , ఇతర ముఖ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా "బతుకమ్మ వేడుకలు"



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ అక్టోబర్ 3 /అక్షరం న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర బతుకమ్మ పండుగ ఉత్సవాలను పురస్కరించుకొని ప్రిన్సిపాల్ డా.యం.వీరనాయాక్ అధ్యక్షతన గురువారం ప్రభుత్వ గిరిజన బీ ఈ డీ కళాశాలలో ఘనంగా "బతుకమ్మ వేడుకలు" నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు అందరూ పూలతో అందమైన బతుకమ్మలను ఏర్పాటు చేసి సాంప్రదాయ పద్ధతిలో వేడుకలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ డా.యం.వీరనాయాక్ మాట్లాడుతూ బతుకమ్మ విశిష్టతను గుర్తుచేసారు. ప్రకృతిని కాపాడుకుంటూ, ప్రకృతి యొక్క గొప్పతనాన్ని గుర్తించి గౌరవించుకోవడమే బతుకమ్మ పండుగ అంతర్యమని అభిప్రాయపడ్డారు. మన జీవితం ప్రకృతితో ముడిపడి ఉంటుంది అని , ప్రకృతి బాగుంటే మానవాళి బాగుంటుంది అని.. అందువలనే మనం ప్రకృతిని దైవంగా భావించి పుజిస్తామని అన్నారు. ప్రకృతి లో లభించే ఔషధ గుణం కలిగిన పూలతో వేడుక చేసుకోవడం యొక్క అంతర్యం అందరూ ఆరోగ్యంగా ఉండాలి అని భావించి ప్రకృతినే "బతుకమ్మ" గా భావించి పండుగ చేసుకుంటాము అని, అందువలనే "బతుకమ్మను బ్రతుకు ఇచ్చు అమ్మ" అంటారు అని అన్నారు.

నేటి యువత మన సంస్కృతి సాంప్రదాయాల అంతర్యాన్ని గుర్తించి పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉంది అని అన్నారు. ప్రకృతిని మనం కాపాడుకుంటే ప్రకృతి మనల్ని కాపాడుతుంది అనే సత్యం గుర్తించాలి అని మన పెద్దలు ఇటువంటి పండుగలను మనకు అందించారని అన్నారు. ప్రకృతి ని గౌరవించి , కాపాడుకునే బతుకమ్మ పండుగ మన తెలంగాణ రాష్ట్ర పండుగ కావడం మన అందరికి గర్వకారణం అని అన్నారు. నూటికి నూరుశాతం వెనుకబడిన మారుమూల గిరిజన విద్యార్థుల కోసం ఏర్పాటు చేయబడిన గిరిజన బీ ఈ డీ కళాశాలలో ప్రకృతి బిడ్డలైన గిరిజన విద్యార్థులతో బతుకమ్మ వేడుకలు నిర్వహించుకోవడం ఎంతో ఆనందంగా ఉంది అని.. ఇటువంటి ప్రత్యేక కళాశాలకు ప్రిన్సిపాల్ గా బాధ్యతలు నిర్వర్తించే అవకాశాన్ని ఇచ్చిన ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ.. అందరికి బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు.

ఈ కార్యక్రమం కళాశాల సాంస్కృతిక విభాగం ఇంచార్జ్ లెక్చరర్ బి.ధనలక్ష్మి , సభ్యులు టి.అరుణ, ఎస్.కె.పర్వీన్, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో మొక్కల నాటిన పాల్గొన్న ఎమ్మెల్యే



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ అక్టోబర్ 3/ అక్షరం న్యూస్** :పట్టణంలోని గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాలలో గ్రీన్ భద్రాద్రి వారి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు .మాట్లాడుతూ భద్రాద్రిని సుందరీకరణం గా తీర్చిదిద్దడంలో గ్రీన్ భద్రాద్రి వారి సేవలు అమోఘం అని తెలియజేశారు. శ్రీ సీతారామచంద్ర స్వామి వారి సన్నిధానంలో మొక్కలు నాటడం,వాటిని వృక్షాలుగా పెంచడంలో గ్రీన్ భద్రాద్రి వారి సేవలు మరువలేనివి అని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గారిని కళాశాల సిబ్బంది శాలువాతో సన్మానించారు...ఈ కార్యక్రమంలో పోలీస్ ఎస్ హెచ్ ఓ సంజీవరావు , ఏ ఎస్ ఐ అప్పారావు ,కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి , ఉపాధ్యాయులు బాలయోగి, విద్యార్థులు,మండల నాయకులు రత్నం రమాకాంత్, బొంబోతుల రాజీవ్,అరికెల తిరుపతిరావు, నర్రా రాము,భీమవరపు వెంకటరెడ్డి,చెగొండి శ్రీనివాస్,యూత్ నాయకులు గాడి విజయ్, ఆకుల వెంకట్,పుల్లగిరి నాగేంద్ర,గ్రీన్ భద్రాద్రి అధ్యక్షులు ఉమా శంకర్ నాయుడు,బోణాల సూర్య నారాయణ,తిప్పన సుద్దులు,యెగి సూర్య నారాయణ,బిల్లిపెల్లి రంగారెడ్డి,రాణీ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర సింధు హక్కుల పోరాట కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం



**ఓదెల/పెద్దపల్లి అక్టోబర్ 03(అక్షరం న్యూస్)** హైదరాబాద్ డిఎస్ఎస్ భవన్ లో మాసబ్ ట్యాంక్ ఎస్సీ అభివృద్ధి శాఖ ఎస్సీ డిడి ఉమాదేవి అడిషనల్ డైరెక్టర్ కి నీతి పత్రం ఇచ్చారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎస్సీ 57 ఉప కులాల తెలంగాణ రాష్ట్ర సింధు హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చారు ఎస్సీ ఉపకులాలైన చిందు కులాస్తులకు ఎస్సీ ఏ గ్రూపులో చేర్చాలని వెంటనే కుల గణన చేసి మా

జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్ పెంచాలని, మా వాటా మాకు అందే విదంగా చేయాలనీ, విద్య, వైద్యం, ఉపాధి, అవకాశలు అన్ని రంగాలలో కల్పించాలని, రాజకీయ పరంగా అన్ని పదవుల్లో అవకాశలు కలిపించాలని, ఎస్సీ 57 ఉపకులాలకు కార్పొరేషన్ నిధులు కేటాయించి ఎస్సీ చిందు కులస్తులకు న్యాయం చేయాలనీ,నిరుద్యోగులకు అన్ని శాఖలో ఉద్యోగ అవకాశలు కలిపించాలని, ప్రభుత్వము ప్రవేశ పెట్టిన అన్ని పథకాలు అందరికి అందేలా చేయాలనీ,అన్ని జిల్లాలలో,అన్ని మండలలో రెసిడెన్సీయల్ పాఠశాలలను ఏర్పాటు చేసి మా ఉప కులాల విద్యార్థులకు నాణ్యమైన విద్య ను అందించాలని, ఆర్టిఇ చట్టం ప్రకారం ప్రవేట్, కార్పొరేట్ పాఠశాలలో మా కులానికి 15%శాతం ఉచితంగా సీట్లు ఇవ్వాలని, ఎస్సీ -57 ఉప కులాలకు కల్పి ప్రత్యేక డెవలప్మెంట్ బోర్డు ను ఏర్పాటు చేసి మా ఉప కులాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలనీ, విదేశాల్లో చదువుకోవడానికి మా విద్యార్థులకు అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకోవాలని,మా చిందు కులస్తులకు, 57 - ఉప కులాలకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా నిధులు కేటాహించి ఆదుకోవాలని,విద్య పరమైన అన్ని రంగాలలో ఐపీఎస్ ఐఏఎస్ ఇతర కేటగిరిలో ఉన్న అన్ని శాఖలకు సంబదించిన ఉద్యోగల గురించి ఉచితంగా కోచింగ్ ఇవ్వాలని, పేద కుటుంబలు అయిన ఎస్సీ -57 ఉప కులాలకు, చిందు కులస్తులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని,ప్రతి కుటుంబంకు ఇండ్లు,రేషన్ కార్డ్స్ మరియు హెల్త్ కార్డ్స్ ఇవ్వాలని, మా కులంను అన్ని విధాలుగా గుర్తించి ప్రతి కుటుంబ సభ్యులకు ఎమ్మార్వో ద్వారా కులం సర్టిఫికెట్స్ ఇవ్వాలని, వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు నెలకు 5,000/- రూపాయల పెన్షన్ ఇవ్వాలని, యాక్షగణ కళాకారులకు అన్ని విధాలుగా ఉపాధి కలిపిస్తూ,నెలకు 10 వేల రూపాయల పెన్షన్ కళాకారులకు ఇవ్వాలని,యాక్షగాణ కళాకారులకు జీవన భృతి క్రింద నెలకు 35 వేల రూపాయలు ఇవ్వాలని, ఎస్సీ -57 ఉపకులాలకు ప్రతి కుటుంబంకు 1 ఎకరం భూమి ఇవ్వాలని,ప్రభుత్వం ఇచ్చిన హామీలు అన్ని మా ఎస్సీ-57 ఉప కులాలకు,చిందు కులస్తులకు వచ్చే విదంగా చేయాలనీ తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారిని మరియు ఎస్సీ సంక్షేమ శాఖ అధికారులను, తెలంగాణ రాష్ట్ర అన్ని శాఖలకు సంబందించిన మంత్రులను,అన్ని జిల్లాల పార్లమెంట్ ఎంపీ లను,అన్ని నియోజకవర్గల ఎమ్మెల్యే లకు చిందు కులస్తులు వినతి పత్రాలు ఇస్తూ కోరడమైనది.తెలంగాణ రాష్ట్రములో ఉన్న అన్ని జిల్లాలల కలెక్టర్ లకు ఎస్సీ -57 ఉపకులం అయిన చిందు కులస్తులు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. కావున ఎస్సీ -57 ఉప కులాలకు అన్ని విధాలుగా ప్రభుత్వం న్యాయం చేయాలనీ కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర చిందు హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రాయిల్ల లక్ష్మి నర్సయ్య, రాష్ట్ర ఉపధ్యక్షులు గజ్జెల మురళి, వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం.రాజేష్, పెద్దపల్లి జిల్లా కోశాధికారి గడ్డం.శేషాద్రి తదితరులు పాలుగోన్నారు.

# రోడ్లు మరియు డ్రైనేజీ పనులకు శంకుస్థాపన



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /అక్టోబర్ 3 /అక్షరం న్యూస్ :** భద్రాచలం మండలంలో వివిధ కాలనీలో రోడ్లు మరియు డ్రైనేజ్ పనులకు శంకుస్థాపనలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు శాంతినగర్ కాలనీ, సుభాష్ నగర్ కాలనీ, అశోక్ నగర్ కొత్త కాలనీ, ఎ ఎస్ ఆర్ కాలనీ, ఆదర్శనగర్ కాలనీ, అభయ ఆంజనేయ స్వామి పార్క్ ఎదురుగా డ్రైనేజీ మరియు కాలనీలో రహదారి లేక ఇబ్బంది పడుతున్నమని కాలనీవాసులు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే ని కలిసి వారి సమస్యలు పై వినతి పత్రం సమర్పించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు రోడ్లు మరియు డ్రైనేజీలకు సంబంధించిన అధికారులతో మాట్లాడి పై చెప్పిన కాలనీలో రోడ్లు మరియు డ్రైనేజీలు ఎస్టిమేట్ వేసి నిధులు మంజూరు చేయడం జరిగింది. అట్టి పనులను ఈరోజు భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు.

కాలనీవాసులు ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు కి బ్రహ్మ రథం పట్టారు.

ఎ ఎస్ ఆర్ కాలనీ వాసుల 20 ఏళ్ల నాటి కలను నెరవేర్చిన భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు సుభాష్ నగర్ కాలనీలో అయ్యా మీరు ఎమ్మెల్యే అయ్యాక మొన్న వర్షాలకు గోదావరి వరద నీరు కాలనీలోకి రాకుండా కరకట్ట నిర్మించడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. మీలాంటి ఎమ్మెల్యేని గెలిపించుకోవడం మాకు ఆనందంగా ఉందని తెలిపారు.

అశోక్ నగర్ కాలనీలో కరెంటు స్తంభాలు లేక ఇబ్బంది పడుతున్నారని తెలుపగా అధికారులతో మాట్లాడి కరెంటు స్తంభాలు వేయాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్ భోగాల శ్రీనివాస్ రెడ్డి, మండల నాయకులు రత్నం రమాకాంత్, బొంబోతుల రాజీవ్, రత్నం రజనీకాంత్, ఎండి నవాబ్ , అరికెల తిరుపతిరావు,పెద్దినేని శ్రీనివాస్ , నర్రా రాము, చుక్క సుధాకర్, మామిడి పుల్లారావు, భీమవరపు వెంకటరెడ్డి, చెగొండి శ్రీనివాస్, దుద్దుకురి సాయిబాబా, బండారు నాగేశ్వరావు, ఒగ్గె రమణ, కాపుల శ్రీను, రసమళ్ళ రాము, యూత్ నాయకులు గాడి విజయ్, ఆకుల వెంకట్, పుల్లగిరి నాగేంద్ర, అవూనురి దుర్గ ప్రసాద్, కొప్పుల రాజా, జామిర్, మహిళలు గంగా భారతి , లక్ష్మి కాంతం, కాసింబీ, సాయి కుమారి తదితరులు పాల్గొన్నారు...

# ప్రజా సమస్యలపై ఉద్యమాలు నిర్మించాలి

**- అసమానతలు లేని సమాజం కమ్యూనిస్టులతోనే సాధ్యం**
**- సిపిఎం సీనియర్ నాయకులు జివిస్ శంకర్రావు**



**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ అక్టోబర్ 3 /అక్షరం న్యూస్ :** స్థానిక సమస్యల పరిష్కారం కోసం ప్రజలను సమీకరించి ప్రజా ఉద్యమాలు నిర్మించాలని సిపిఎం సీనియర్ నాయకులు జివిస్ శంకర్రావు పిలుపునిచ్చారు. ఇందిరా నగర్, శిల్పి నగర్ సిపిఎం పార్టీ శాఖ మహాసభల సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్న ప్రజల జీవితాల్లో మార్పు రావడంలేదని స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పార్టీ కార్యకర్తలు ప్రజలను సమీకరించి ప్రజా ఉద్యమాలు నిర్మించాలని ఆయన అన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలో వచ్చిన ఈ పది సంవత్సరాల కాలంలో పేదరికం, నిరుద్యోగం రోజురోజుకీ తీవ్రంగా పెరిగిందని అన్నారు. దేశ సంపద కొద్ది మంది చేతులలో పోగుపడి అసమానతలు తీవ్రంగా పెరిగాయని ఆయన అన్నారు. బిజెపి ప్రభుత్వం సంపన్న వర్గాల అభివృద్ధికి మాత్రమే పనిచేస్తుందని కార్మికులను, పేదలను విస్మరిస్తుందని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు వేయడంలో వైఫల్యం చెందిందని విమర్శించారు. అర్హులైన వారందరికీ పక్కా గృహాలు మంజూరు చేయాలని పింఛన్లు, రేషన్ కార్డులు ఇవ్వాలని మహాసభలో తీర్మానంచేయడం జరిగింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా విధానాల వల్ల తీవ్ర అసమానతలు తిరిగాయని అన్నారు. అసమానతలు లేని సమాజం కమ్యూనిస్టులతోనే సాధ్యమని జివిస్ శంకర్రావురావు అన్నారు. మహాసభకు ముందు పార్టీ పతాకాన్ని జయశంకర్ రావు ఆవిష్కరించారు. ఈక్ మహాసభలో పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి క్షేత్ర కార్యదర్శి గుండోజు రాధా, కుమారి ,వెంకటమ్మ, కమల, రాణి ,స్వరాజ్యం, సరస్వతి, మంగయ్య ,ఆశ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటి సర్వే సక్రమంగా చేయాలి

**- డిజిటల్ కార్డు సర్వే ప్రక్రియను పరిశీలించిన జిల్లా ప్రత్యేక అధికారి సురేంద్రమోహన్ ఐఏఎస్.**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 3 అక్టోబర్ /అక్షరం న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డిజిటల్ కార్డు సర్వే ప్రక్రియ లో భాగంగా జిల్లాకు కేటాయించిన ప్రత్యేక అధికారి సీనియర్ ఐఏఎస్ అధికారి సురేంద్రమోహన్ పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని పదవ వార్డు మరియు ఇల్లందు మండలం పూబల్లి గ్రామంలో నిర్వహిస్తున్న డిజిటల్ కార్డు సర్వేను అధికారులకు తగు సూచనలు చేశారు . ఈ సందర్భంగా ఆయన కుటుంబ సమాచారం ఆధారంగా అధికారులు చేస్తున్న సర్వే తీరును ఆయన పరిశీలించారు. ఎలాంటి తప్పిదాలకు అవకాశం లేకుండా అన్ని వివరాలను సక్రమంగా సేకరించాలన్నారు. నిర్ణీత సమయంలోపు పైలట్ సర్వే ని పూర్తి చేయాలని, ప్రతి ఇంటిని సందర్శిస్తూ ఒక్క కుటుంబం వివరాలు తప్పిపోకుండా డిజిటల్ సర్వే నిర్వహించాలన్నారు. ఇంటి యజమాని గా మహిళా పేరు ఉండాలని, తదుపరి కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేయాలని సూచించారు. అనంతరం కుటుంబ సభ్యుల అంగీకారంతో మొబైల్ ఫోన్ లో ఫొటో తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కాశయ్య, కొత్తగూడెం ఆర్డీవో మధు, పాల్వంచ మున్సిపల్ కమిషనర్ డాకుసింగ్, ఇల్లందు మున్సిపల్ కమిషనర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విలీన గ్రామాలను గ్రామపంచాయితులుగా మార్చాలి






**-గత రెండు సంవత్సరములు నుండి పోరాటం చేస్తున్న పరిష్కరించని ప్రభుత్వాలు**
**-విలీన గ్రామాల ఐక్యవేదిక అధ్యక్షుడు బోల్గం నాగరాజు గౌడ్**

**రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ అక్టోబర్ 3 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా మున్సిపల్ పరిధిలోని రగుడు, చంద్రంపేట, ముష్టిపేల్లి, చిన్న బోనాల, పెద్ద బోనాల, పెద్దూరు, సర్దాపూర్ ఏడు గ్రామాలను ప్రజా అభిప్రాయం సేకరించకుండా గత బిఆర్ఎస్ ప్రభుత్వం బలవంతంగా సిరిసిల్ల మున్సిపల్ లో కలిపారని విలీన గ్రామాల ఐక్యవేదిక అధ్యక్షుడు మున్సిపల్ పదవ వార్డ్ చిన్న బోనాల బిజెపి కౌన్సిలర్ బోల్గం నాగరాజుగౌడ్ ఆరోపించారు. 10వ వార్డు చిన్నబోనాలలోని గ్రామ పంచాయతీ వద్ద గ్రామ ప్రజలతో.. మున్సిపల్ వద్దు గ్రామపంచాయతీ ముద్దు.. అంటూ పెద్ద ఎత్తున ర్యాలీని నిర్వహించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నాగరాజ్ గౌడ్ మాట్లాడుతూ విలీన గ్రామాలను తిరిగి గ్రామ పంచాయతీలుగా మార్చాలని అన్నారు. గత రెండు సంవత్సరముల నుండి గ్రామపంచాయతీ లాగా మార్చాలని పోరాటం చేస్తున్న గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. మా ఊరిలో ఉపాధి హామీ పథకం తొలగించారని దీని వల్ల సుమారు 520 కుటుంబాలు జీవనోపాధి కోల్పోయి రోడ్డున పడి వారి బతుకులు ఆగమైనవని ఆవేదన వ్యక్తం చేశారు. దినికి తోడు అధిక పన్నుల భారం అనగా ఆస్తి పన్నుల 500 రూపాయలు ఉంటే 2000 రూపాయలు చేశారని నీటి పన్నుల 40 రూపాయలు ఉంటే 150 రూపాయలు చేశారని మరియు ఇంటి నిర్మాణం కొరకు 20వేల నుండి 1,50,000 వరకు ఖర్చు అవుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ నేను ఎమ్మెల్యే గా గెలిస్తే, మరియు కాంగ్రెస్ అధికార పార్టీ అభ్యర్థి కెకె మహేందర్ రెడ్డి రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో కి వస్తె విలీన గ్రామాలను తిరిగి గ్రామ పంచాయతీలుగా మార్చుతామని బాండ్ రాసి ఇచ్చారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిరిసిల్ల పర్యటించుచున్న సందర్భంగా వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మరియు సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కుల సంఘాల పెద్దలు, మహిళలు,యువకులు పాల్గొన్నారు.

## డీఎస్సీ అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన పకడ్బందీగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ శ్రీ జితేష్ వి పాటిల్**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అకబర్ అక్షరం న్యూస్ :** డీఎస్సీ 2024 అభ్యర్థుల ద్రౌపత్రాల పరిశీలన సమర్ధవంతంగా నిర్వహించాలని అభ్యర్థులకు ఎటువంటి సందేహాలు ఉన్న తక్షణమే నివృత్తి చేస్తూ సానుకూల వాతావరణంలో పరిశీలన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీ జితేష్ వి పాటిల్ సూచించారు. స్థానిక సింగరేణి ఉన్నత పాఠశాలలో డీఎస్సీ 2024 కు 1:3 నిష్పత్తిలో ఎన్నికైన అభ్యర్థుల ద్రోపత్రాలన పరిశీలన సరళిని పరిశీలించిన కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారికి పలు సూచనలు చేశారు. ధ్రువపత్రాల పరిశీలన ఐదవ తేదీ కల్లా పూర్తి కావలసి ఉన్నందున మరికొంతమంది సిబ్బందిని నియమించుకొని పరిశీలనా ప్రక్రియ త్వగతిన పూర్తి చేయాలని అలాగే అభ్యర్థులకు గాని పరిశీలకులకు గాని ఎటువంటి సందేహాలు వచ్చినా వెంటనే రాష్ట్ర అధికారులతో సమన్వయం చేసుకొని సందేహాన్నివృత్తిని చేసుకొని ఎటువంటి దోషాలకు తావు లేకుండా పరిశీలన పూర్తి చేయాలని ఆదేశించారు. అభ్యర్థులతో మాట్లాడుతూ ఎటువంటి ఆందోళనకు గురికాకుండా ధ్రువపత్రాల పరిశీలన పూర్తి చేయించుకుని వెళ్లాలని తెలిపారు. అనంతరం వివిధ కౌంటర్లలో రూపాత్రాలను పరిశీలిస్తున్న సిబ్బందితో మాట్లాడి పరిశీలనా సరళిని తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. వచ్చిన అభ్యర్థులకు సరైన మార్గదర్శకత్వం వహిస్తూ పరిశీలన ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహిస్తున్న విద్యాశాఖను అభినందించారు.

## సిపిఎం మహాభల సందర్భంగా పార్టీ నూతన శాఖ నాయకత్వం ఎన్నిక

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 3అక్టోబర్ /అక్షర న్యూస్ :**గత కొన్ని రోజులుగా జరుగుతున్న సీపీఎం మహాసభల సందర్భంగా స్థానిక బస్తీల్లో బహిరంగ సభలను నిర్వహించి, గత మూడు సంవత్సరాల కాలంలో జరిగిన ప్రజా పోరాటాలను సమీక్ష చేసుకొని నూతన కర్తవ్యాన్ని తీసుకొని, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎజె రమేష్, పట్టణ కార్యదర్శి లిక్కీ బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హనుమాన్ బస్తి పార్టీ శాఖ కార్యదర్శిగా గుగులోథ్ సక్రాం, జీఆర్ బస్తి శాఖ కార్యదర్శిగా సూరం ఐలయ్య, చుంచుపల్లి శాఖ కార్యదర్శిగా గడల నరసింహారావు ఎన్నిక అయ్యారు. పార్టీ సభ్యులు, నాయకులు నూతన నాయకులకు అందరికీ అభినందనలు తెలిపారు.

## సిపిఎం మహాభల సందర్భంగా పార్టీ నూతన శాఖ నాయకత్వం ఎన్నిక







**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 3అక్టోబర్ /అక్షర న్యూస్ :**గత కొన్ని రోజులుగా జరుగుతున్న సీపీఎం మహాసభల సందర్భంగా స్థానిక బస్తీల్లో బహిరంగ సభలను నిర్వహించి, గత మూడు సంవత్సరాల కాలంలో జరిగిన ప్రజా పోరాటాలను సమీక్ష చేసుకొని నూతన కర్తవ్యాన్ని తీసుకొని, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎజె రమేష్, పట్టణ కార్యదర్శి లిక్కీ బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హనుమాన్ బస్తి పార్టీ శాఖ కార్యదర్శిగా గుగులోథ్ సక్రాం, జీఆర్ బస్తి శాఖ కార్యదర్శిగా సూరం ఐలయ్య, చుంచుపల్లి శాఖ కార్యదర్శిగా గడల నరసింహారావు ఎన్నిక అయ్యారు. పార్టీ సభ్యులు, నాయకులు నూతన నాయకులకు అందరికీ అభినందనలు తెలిపారు.